# సైనిక సాంకేతికతకు ప్రతిరూపం




పోటీ పరీక్షల ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్

## ఆపరేషన్ సిందూర్

- ఆపరేషన్ సిందూర్‌ను 2025, మే 7 తెల్లవారు జామున 1:44కు చేపట్టారు. 2025, ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు మరణించారు. దీనికి ప్రతిచర్యగా ఈ ఆపరేషన్‌ను చేపట్టారు.
- ఈ ఆపరేషన్‌తో పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని 9 ఉగ్ర శిబిరాలను మట్టుపెట్టడమే లక్ష్యం.
- జైష్-ఎ-మొహమ్మద్ (JeM), లష్కరే తోయిబా (LeT), హిజ్బుల్ ముజాహిదీన్ వంటివి ప్రధాన ఉగ్ర సంస్థలు.
- ఈ ఆపరేషన్‌లో బ్రహ్మోస్, లాయిటరింగ్ మ్యూనిషన్స్, డ్రోన్లు వంటి మిసైళ్లు, ఆయుధాలను ఉపయోగించారు.
- అంతేకాదు Su-30 MKI, MiG-29, Mirage 2000 వంటి ఫైటర్ జెట్స్‌ను కూడా ఉపయోగించారు
- ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం, నౌకాదళం, వైమానిక దళం త్రివిధ దళాలు పాల్గొన్నాయి.
- దాదాపు 25 నిమిషాల పాటు కొనసాగిన సుదీర్ఘ దాడితో 100 మంది ఉగ్రవాదులను హతమార్చి, 9 ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేశారు.
- 'ఆపరేషన్ సిందూర్' భారతదేశం ఆధునిక సైనిక శక్తిని ప్రపంచానికి చూపించగలిగిన ఘట్టంగా నిలిచింది.
- ఇందులో ఉపయోగించిన రాఫెల్ ఫైటర్ జెట్లు, వాటి ఆధునిక మిస్సైళ్ల వల్ల పాకిస్థాన్ భూభాగంలోని ఉగ్రవాద శిబిరాలు ధ్వంసమయ్యాయి.
- ఈ విజయవంతమైన చర్య భారతదేశం సాంకేతిక సామర్థ్యం, వ్యూహాత్మక మేధస్సు గగనతల ఆధిపత్యాన్ని వెల్లడించాయి.

### మిసైళ్లు

మిసైల్ పేరు : బ్రహ్మోస్
వేగం : 290-450 కి.మీ
శ్రేణి : Mach 2.8-3
లక్షణాలు: సూపర్ సోనిక్, ల్యాండ్ & సీ టార్గెట్లపై దాడి

మిసైల్ పేరు : లాయిటరింగ్ మ్యూనిషన్స్
వేగం : 100 కి.మీ వరకు
లక్షణాలు : లక్ష్యంపై హోవర్ చేసి, కచ్చితమైన దాడి

### ఫైటర్ జెట్స్

పేరు : Su-30 MKI
శ్రేణి : 3,000 కి.మీ
పాత్ర : మల్టీ-రోల్ ఫైటర్
ప్రత్యేకతలు : లాంగ్-రేంజ్, బ్రహ్మోస్ మిసైల్ సామర్థ్యం

పేరు : MiG-29
శ్రేణి : 2,100 కి.మీ
పాత్ర : ఎయిర్ సూపీరియారిటీ
ప్రత్యేకతలు: హై మాన్యువరబిలిటీ

పేరు: Mirage 2000
శ్రేణి: 1,550 కి.మీ
పాత్ర : గ్రౌండ్ అటాక్
ప్రత్యేకతలు: కచ్చితమైన బాంబింగ్ సామర్థ్యం

- జైష్-ఎ-మొహమ్మద్ ప్రధాన కార్యాలయం - బహావల్పూర్, పాకిస్థాన్, లష్కరే తొయిబా ప్రధాన కార్యాలయం - మురిద్కే, పాకిస్థాన్, హిజ్బుల్ ముజాహిదీన్ శిబిరాలు - ముజఫరాబాద్, పాక్ ఆక్రమిత కశ్మీర్ వంటివి ఈ ఆపరేషన్ ముఖ్యమైన టార్గెట్లు.

### ఆపరేషన్‌లో ఉపయోగించిన ప్రధాన ఆయుధాలు

**1. రాఫెల్ జెట్ ఫైటర్ (Rafale Fighter Jet)**

- రాఫెల్ అనేది ఫ్రాన్స్‌కు చెందిన Dassault Aviation తయారు చేసిన మల్టీ-రోల్ ఫైటర్.
- 2020లో భారత వైమానిక దళంలో చేర్చిన ఈ యుద్ధ విమానాలు ఈ దాడిలో కీలక పాత్ర పోషించాయి.

**రాఫెల్ ప్రత్యేకతలు**

శ్రేణి: ~3,700 కి.మీ
స్పీడ్: Mach 1.8 (2222 కి.మీ/గంట)
ఆయుధ సామర్థ్యం: 9.5 టన్నుల వరకు ఆయుధాలు
ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్: SPECTRA EW System
నైట్ విజన్ అప్‌గ్రేడ్: HUD & NVG
ఇతర సామర్థ్యాలు: Beyond Visual Range (BVR), Precision Strike

**2. రాఫెల్ నుంచి ప్రయోగించిన ప్రధాన మిసైల్స్**

a) SCALP (Storm Shadow)
క్రూయిజ్ మిస్సైల్
శ్రేణి: 500 కి.మీ
వేగం: సబ్ సోనిక్
లక్ష్యాలు: కట్టుదిట్టమైన భద్రత గల భూమిపై టార్గెట్లు
ఫీచర్లు: GPS + Terrain Matching + Infrared Imaging
ప్రత్యేకత: కట్ అండ్ డిస్ట్రప్ట్ పద్ధతిలో టార్గెట్ ధ్వంసం

- ఆపరేషన్ సిందూర్‌లో SCALP మిస్సైళ్ల ద్వారా పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఒత్తిడికి గురైన శిబిరాలపై ప్రయోగాలు జరిగాయి.

b) Meteor Air-to-Air Missile
శ్రేణి: 150-200 కి.మీ (BVR)
వేగం: Mach 4+
లక్ష్యాలు: యుద్ధ విమానాలు, డ్రోన్లు, క్రూయిజ్ మిసైళ్లు
ప్రత్యేకత: Active Radar Guidance, No-Escape Zone ఉంది

- దీనికి బియాండ్ విజువల్ రేంజ్ సామర్థ్యం ఉంది. ఆపరేషన్ సమయంలో రాఫెల్ ఎయిర్ కవర్ ఇచ్చేందుకు Meteor తో సిద్ధంగా ఉంది.

c) MICA Missile (Air-to-Air)
శ్రేణి: 20-80 కి.మీ
లక్ష్యాలు: ఎయిర్ టార్గెట్లు - దగ్గర దూరంలో
ప్రత్యేకత: Dual seeker (IR & Radar), All-weather capable

### ఇతర ఉపయోగించిన ఆయుధాలు

బ్రహ్మోస్: Supersonic cruise missile (Land attack role)
Su-30: MKI నుంచి బ్రహ్మోస్-A వర్షన్ ~400 కిమీ శ్రేణి
Heron TP డ్రోన్లు: ISR (Intelligence, Surveillance, Recon)
Harop Loitering Ammunition: టార్గెట్‌పై హోవర్ చేసి సెల్ఫ్ డిస్ట్రక్ట్ అవుతుంది
SPICE 2000 Bombs: Precision-guided bombs used by Mirage 2000

- 2025 మేలో, భారతదేశం పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' ఒక విప్లవాత్మక సైనిక చర్యగా చరిత్రలో నిలిచింది. ఈ ఆపరేషన్‌లో, భారత త్రిసేనలు (విమాన, నౌకా, భూసేనలు) సమన్వయంతో అత్యాధునిక ఆయుధాలను వినియోగించి పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకొని విజయవంతమైన దాడులు నిర్వహించాయి.
- ఈ చర్యలో ముఖ్యంగా వాడిన ఆయుధాల్లో రాఫెల్ ఫైటర్ జెట్లు, వాటి నుంచి ప్రయోగించిన SCALP, METEOR, MICA వంటి మిస్సైళ్లు విశేష ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

**రాఫెల్ ఫైటర్ జెట్లు - ఆధునిక యుద్ధ యంత్రాలు**

- ఫ్రాన్స్‌కు చెందిన Dassault Aviation రూపొందించిన రాఫెల్ (Rafale) యుద్ధ విమానాలు, భారత్‌కు అవశ్యమైన నైపుణ్యాన్ని అందించాయి.
- ఇవి బహుళ లక్ష్య సామర్థ్యాన్ని కలిగిన 4.5th జనరేషన్ ఫైటర్లు.

**రాఫెల్ ప్రత్యేకతలు**

- భారీ ఆయుధ సామర్థ్యం: ఒకేసారి 14 రకాల ఆయుధాలను తీసుకెళ్లగలదు.
- అత్యున్నత ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ వ్యవస్థ (SPECTRA): శత్రు రాడార్‌లను తప్పించుకోవడంలో సహాయం.
- రాత్రి దాడుల సామర్థ్యం: అప్‌గ్రేడెడ్ నైట్ విజన్ వ్యవస్థ.
- ఈ ఫైటర్ విమానాల్లో అమర్చిన ఆయుధ వ్యవస్థలు ఉగ్రశిబిరాలను కచ్చితంగా ధ్వంసం చేయడంలో కీలకంగా మారాయి.
- బ్రహ్మోస్ (BrahMos): Su-30 MKI నుంచి ప్రయోగించిన supersonic cruise missile.
- Harop drones: టార్గెట్‌పై హోవర్ చేస్తూ ధ్వంసం చేసే loitering ammunition.
- SPICE 2000: Mirage 2000 ద్వారా ప్రయోగించిన కచ్చితమైన గైడెడ్ బాంబులు.
- Heron TP UAVs: ISR (Intelligence, Surveillance, Reconnaissance) సామర్థ్యం కలిగిన డ్రోన్లు.



SCALP - కచ్చితమైన లక్ష్యాలపై ప్రయోగించే మిస్సైల్

- SCALP-EG (Storm Shadow) అనేది గాలి నుంచి భూమిపై దాడిచేసే క్రూయిజ్ మిస్సైల్. దీన్ని రాఫెల్ ఫైటర్ల ద్వారా ప్రయోగించారు.
  శ్రేణి: సుమారు 500 కి.మీ వరకు
  లక్ష్యాలు: బంకర్లు, భూగర్భ శిబిరాలు, కమాండ్ సెంటర్లు
  ప్రయోజనం: శత్రువుల అధిక భద్రత గల నిర్మాణాలను ధ్వంసం చేయడం
- పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర శిబిరాలపై SCALP మిస్సైళ్లు ప్రయోగించడంతో లక్ష్యాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి.




METEOR - శత్రు విమానాలను వేటాడే కచ్చితమైన ఆయుధం

- METEOR అనేది Beyond Visual Range (BVR) సామర్థ్యాన్ని కలిగిన అత్యాధునిక ఎయిర్-టు-ఎయిర్ మిస్సైల్.
- ఇది Mach 4+ వేగంతో ప్రయాణించగలదు.
  శ్రేణి: 150-200 కి.మీ
  లక్ష్యాలు: యుద్ధ విమానాలు, డ్రోన్లు, క్రూయిజ్ మిస్సైళ్లు
  ప్రయోజనం: భారత వైమానిక దళానికి గాలిలో శక్తిమంతమైన ఆధిపత్యాన్ని కల్పిస్తుంది
- ఈ మిస్సైల్‌ను రాఫెల్ జెట్స్‌లో ఉంచడం వల్ల పాకిస్థాన్ వైమానిక దళం ప్రాతినిధ్యం వహించే ఏ విమానమూ భారత జెట్స్ దగ్గర నిలవలేదు.




MICA - సమీప శత్రువు విమానాలపై దాడి

- MICA మిస్సైళ్లు రెండు రకాలుగా వస్తాయి - IR (Infrared), RF (Radar Guided).
- ఇవి శ్రేణి తక్కువ గల ఎయిర్ టార్గెట్లకు కచ్చితంగా దాడి చేయగలవు.
  శ్రేణి: 20 నుంచి 80 కి.మీ
  ప్రయోజనం: డాగ్‌ఫైట్ లాంటి సమీప యుద్ధ పరిస్థితుల్లో కీలక పాత్ర
- ఆపరేషన్ సిందూర్‌లో రాఫెల్స్ మాత్రమే కాదు, ఇతర ఆయుధాలు కూడా వినియోగించారు.

ఎస్ అండ్ ఎస్ పబ్లికేషన్స్ సౌజన్యంతో...

## విద్య, ఉద్యోగ సమాచారం

### ఇస్రోలో సైంటిస్టులు...

**బెంగళూరులోని ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 320
- పోస్టులు: సైంటిస్ట్/ఇంజినీర్, సైంటిఫిక్ ఇంజినీర్
- విభాగాలు: ఎలక్ట్రానిక్స్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్
- అర్హతలు: కనీసం 65 శాతం మార్కులతో సంబంధిత బ్రాంచీలో బీఈ/బీటెక్ ఉత్తీర్ణత.
- ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జూన్ 16
- వెబ్‌సైట్: https://www.isro.gov.in

### జేఈఈ మెయిన్‌తో ఆర్మీలో..

**ఇండియన్ ఆర్మీలో పర్మినెంట్ కమిషన్ కింద 10+2 టెక్నికల్ ఎంట్రీ స్కీం-54 ప్రకటన విడుదలైంది.**

- 10+2 టెక్నికల్ ఎంట్రీ స్కీం- 54
- అర్హతలు: ఇంటర్+జేఈఈ మెయిన్ స్కోర్
- ఎంపికైన అభ్యర్థులకు నాలుగేండ్ల శిక్షణతో పాటు ఇంజినీరింగ్ డిగ్రీ చదివిస్తారు, తర్వాత ఉద్యోగ అవకాశం కల్పిస్తారు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జూన్ 12
- వెబ్‌సైట్: www.joinindianarmy.nic.in

### ఎంఈసీఎల్ లో...

**మినీరత్న కంపెనీ.. మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ & కన్సల్టెన్సీ లిమిటెడ్ (ఎంఈసీఎల్)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 27
- పోస్టులు: యంగ్ ప్రొఫెషనల్
- విభాగాలు: జియాలజీ, జియోఫిజిక్స్, ఈఈ, మెటీరియల్స్, మెడికల్ డాక్టర్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జూన్ 12
- వెబ్‌సైట్: https://www.mecl.co.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

- పోటీ పరీక్షలు: జనరల్ స్టడీస్, మ్యాథమాటిక్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# వ్యవసాయ భూమిని కోయలు ఎందుకు దున్నరు?

టెట్ ప్రత్యేకం
సోషల్ స్టడీస్



1. పటాల తయారీలో ప్రక్షేపణం విధానాన్ని కనుగొన్నది?
   1) జేమ్స్ రన్నెల్ 2) మెర్కేటర్
   3) విలియం లాంబ్టన్
   4) టాలమీ
2. చిత్తుపటం ప్రధాన లోపం?
   1) ఆకారం స్పష్టంగా ఉండదు
   2) వాస్తవ దూరం తెలియదు
   3) ప్రయాణ మార్గం తెలుసుకోవచ్చు
   4) ప్రదేశాలను గుర్తించలేము
3. కింది వాటిలో కాంటూరు రేఖల లక్షణం కానిది?
   1) వంకరటింకరగా ఉండవచ్చు
   2) దగ్గరగా లేదా దూరంగా ఉండవచ్చు
   3) రెండు రేఖలు ఖండించుకొంటాయి
   4) భూస్వరూపాన్ని బట్టి ఆకారం మారుతుంది
4. కాంటూరు రేఖలు ఎవరికి ఉపయోగం ?
   1) రోడ్లు, ఆనకట్టలు నిర్మించేవారికి
   2) పంటలు సాగుచేసే రైతులకు
   3) వ్యాపారులకు
   4) గ్రామీణ ప్రజలకు
5. పటం స్కేల్ 1 సెం.మీ : 150 మీ. అయితే పటంలో రెండు బిందువుల మధ్య దూరం 4 సెం.మీ అయితే వాస్తవ దూరం?
   1) 400 మీ. 2) 500 మీ.
   3) 600 మీ. 4) 900 మీ.
6. కోహిమా నుంచి జైపూర్ వెళ్లడానికి ప్రయాణించాల్సిన దిక్కు?
   1) తూర్పు 2) పశ్చిమం
   3) ఉత్తరం 4) దక్షిణం
7. భారతదేశం మధ్యనున్న పర్వతాలు?
   1) ఆరావళి
   2) తూర్పుకనుమలు
   3) పశ్చిమకనుమలు
   4) వింధ్య, సాత్పుర
8. భూమిపై నుంచి వస్తువులు వ్యక్తులు జారి పడిపోకుండా ఉండటానికి గల కారణం?
   1) భూభ్రమణం
   2) భూమి ఆకర్షణ శక్తి
   3) భూ పరిభ్రమణం
   4) భూమి పెద్ద పరిమాణంలో ఉండటం
9. కింది వాటిలో ఒకే పొడవును కలిగిన రేఖలు?
   1) భూమధ్యరేఖ, కర్కట రేఖ
   2) భూమధ్య రేఖ, గ్రీనిచ్ రేఖ
   3) గ్రీనిచ్ రేఖ, అంతర్జాతీయ దినరేఖ
   4) అంతర్జాతీయ దినరేఖ, కర్కట రేఖ
10. 180 డిగ్రీల రేఖాంశాన్ని ఏ విధంగా పిలుస్తారు?
    1) గ్రీనిచ్ మెరిడియన్
    2) యాంటీ మెరిడియన్
    3) యెన్నొ - డొమిని
    4) ఏదీకాదు
11. 1492లో కొలంబస్ ఏ దీవులను కనుగొన్నాడు?
    1) తూర్పు ఇండియా
    2) కరేబియన్ దీవులు
    3) మడగాస్కర్ దీవులు
    4) జపాన్ దీవులు
12. భూభ్రమణం దిశను గుర్తించండి?
    1) పడమర నుంచి తూర్పునకు
    2) తూర్పు నుంచి పడమరకు
    3) ఉత్తరం నుంచి దక్షిణానికి
    4) దక్షిణం నుంచి ఉత్తరానికి
13. లండన్ నుంచి వెళ్లే రేఖాంశాన్ని 0 డిగ్రీల రేఖాంశంగా గుర్తించడానికి కారణం?
    1) ఇది రేఖాంశాలన్నింటికి మధ్యగా ఉంది
    2) అప్పట్లో ప్రపంచంలో అధిక భాగాన్ని ఇంగ్లండ్ పరిపాలిస్తుంది
    3) ఇది సమయాన్ని లెక్కించడానికి అనుకూలం
    4) భౌగోళిక అన్వేషణలు ఇక్కడి నుంచే ప్రారంభమయ్యాయి
14. భారత కాలమానానికి గ్రీనిచ్ కాలమానానికి తేడా?
    1) 3 1/2 గంటలు
    2) 2 1/2 గంటలు
    3) 5 1/2 గంటలు
    4) 6 1/2 గంటలు
15. భూమి మధ్య నుంచి ఉత్తర దక్షిణ ధ్రువాలను కలిపే ఊహారేఖ పేరు?
    1) కక్ష్య 2) అక్షం
    3) అక్షాంశం 4) భూమధ్య రేఖ
16. విజయవాడ కృష్ణా నదికి ఏ ఒడ్డున ఉంది?
    1) తూర్పు 2) పశ్చిమ
    3) ఉత్తర 4) దక్షిణ
17. స్వయం మట్టి మార్పిడి విధానాన్ని అనుసరించే నేలలు?
    1) ఎర్ర నేలలు 2) ఒండ్రు నేలలు
    3) నల్ల నేలలు 4) ఇసుక నేలలు
18. 2011 జనాభా గణన ప్రకారం తెలంగాణలో పురుషులు?
    1) 181.04 లక్షలు
    2) 176.12 లక్షలు
    3) 169.04 లక్షలు
    4) 177.04 లక్షలు
19. తెలంగాణ రాష్ట్రంలో 2011లో స్త్రీ అక్షరాస్యత రేటు?
    1) 74.04 శాతం 2) 66.46 శాతం
    3) 48.06 శాతం 4) 57.99 శాతం
20. తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలు?
    1) 12,765 2) 9778
    3) 7778 4) 6778
21. కోయ తెగ ప్రజలు తెలంగాణలో నివసిస్తున్నారు. కోయ అంటే?
    1) అడవుల్లో నివసించే మనిషి
    2) కొండల్లో ఉంటున్న మంచి మనిషి
    3) కొండల్లో నివసించే గిరిజనుడు
    4) అడవిలో నివసించే దేవుని జాతి ప్రజలు
22. చీకుపల్లి వద్ద గోదావరి నది సమీపంలో గల జలపాతం?
    1) కడెం 2) కుంతాల
    3) బొగతా 4) పోచ్చెర
23. పెనుగోలు గ్రామం చుట్టూ విస్తరించి ఉన్న గుట్టల్లో తప్పుగా ఉన్న జతను గుర్తించండి.
    1) ఉత్తరం - కర్రెగుట్ట
    2) దక్షిణాన - ఎర్రగుట్ట
    3) తూర్పున - కల్లుగుంటలు గుట్ట
    4) పడమర - చినకుమ్మరి లంక
24. కోయ గిరిజనులు వ్యవసాయాన్ని ఏ విధానంలో చేస్తారు?
    1) సాంద్ర 2) విస్తృత
    3) వాణిజ్య 4) ఝూమ్
25. కోయలు కరికొమ్మలతో రుచికరమైన ఆహారాన్ని తయారు చేస్తారు? కరికొమ్మలు అంటే?
    1) జింక తల 2) వెదురు చిగుళ్లు
    3) కందమూలాలు
    4) నల్లటిపండు విత్తనాలు
26. ప్రవహించే నల్లదేవి వాగు ప్రారంభమయ్యే ప్రదేశం?
    1) కర్రెగుట్ట
    2) వంకమామిడి గుట్ట
    3) కల్లుకుంటల గుట్ట
    4) చినకుమ్మరి లంక
27. అడవులు నరికి కొన్ని సంవత్సరాలు భూమిని సాగు చేసి తరువాత మరో ప్రాంతంలో వ్యవసాయం చేసే విధానం?
    1) విస్తృత 2) సాంద్ర
    3) పోడు 4) వాణిజ్య
28. వ్యవసాయ భూమిని కోయలు ఎందుకు దున్నరు?
    1) నాగలి అంటే తెలియదు
    2) వర్షాలకు భూసారం కొట్టుకు పోకుండా ఆపడానికి
    3) భూమి దున్నడం వారి మతాచారాలకు వ్యతిరేకం
    4) వారుండే ప్రాంతాలు దున్నడానికి వీలుకావు
29. బందరు కాలువకు నీరు సరఫరా చేసే రిజర్వాయర్?
    1) నాగార్జున సాగర్ 2) శ్రీశైలం
    3) పులిచింతల
    4) ప్రకాశం బ్యారేజ్
30. ఒండ్రునేలలు వేటి వల్ల ఏర్పడతాయి?
    1) నదులు 2) గాలి
    3) అగ్నిపర్వత లావా
    4) రూపాంతర శిలలు
31. కృష్ణానదికి భయంకర వరదలు వచ్చిన సంవత్సరం/సంవత్సరాలు?
    1) 1997 2) 2006
    3) 2009 4) పైవన్నీ
32. కింది వాటిలో అత్యంత దీర్ఘకాల పంట?
    1) వరి 2) చెరకు
    3) మొక్కజొన్న 4) అరటి
33. మానవుడి స్థిరజీవనానికి దారితీసిన సంఘటన?
    1) నిప్పును కనుగొనడం
    2) చక్రాన్ని కనుగొనడం
    3) వ్యవసాయం ప్రారంభించడం
    4) ఆయుధాల తయారీ
34. మానవుడు పంటలు పండించడం ఎన్ని సంవత్సరాల క్రితం నుంచి ప్రారంభించాడు?
    1) 8000 2) 9000
    3) 10,000 4) 12,000
35. ఆదిమానవుడు నిప్పును ఏ అవసరాలకు ఉపయోగించాడు?
    ఎ. క్రూర మృగాలను తరమడానికి
    బి. నివసించే గుహల్లో వెలుగు కోసం
    సి. చెక్కను గట్టిగా చేయడానికి
    1) ఎ, బి 2) ఎ, సి
    3) ఎ, బి, సి 4) బి, సి
36. ఆంత్రోపాలజిస్టులు అధ్యయనం చేసే అంశం?
    1) గిరిజన ప్రజలు
    2) చారిత్రక కట్టడాలు
    3) దేవాలయాలు
    4) ప్రాచీన నాగరికత
37. గోండుల గ్రామపెద్దను ఏమంటారు?
    1) భర్తుక 2) పట్లం
    3) గృహపతి 4) దాస
38. కింది వాటిలో గిరిజన సమాజ లక్షణం కానిదేది?
    1) ధనిక, పేద తారతమ్యాలుండవు
    2) తెగలోని వారందరూ అన్ని పనులు చేస్తారు
    3) స్త్రీ, పురుషులు సమాన అధికారాలు కలిగి ఉంటారు
    4) అందరి మధ్య బంధుత్వం ఉంటుంది
39. 1940లో ఆంధ్రప్రదేశ్‌లో ప్యూరర్ హైమన్ డార్ఫ్ ఎవరిపై పరిశోధనలు చేశాడు?
    1) కొండరెడ్లు 2) చెంచులు
    3) గోండులు 4) పైవన్నీ
40. కింది వాటిలో ప్రజలు కొత్త ప్రదేశాల్లో స్థిరపడటానికి కారణం?
    ఎ. వరదలు బి. వర్తకం
    సి. అంటువ్యాధులు
    1) ఎ, బి 2) ఎ, బి, సి
    3) బి, సి 4) ఎ, సి
41. థార్ ఎడారి ఏ రెండు దేశాల మధ్య ఉంది?
    1) భారతదేశం, చైనా
    2) భారతదేశం, అఫ్గానిస్థాన్
    3) భారతదేశం, పాకిస్థాన్
    4) భారతదేశం, మయన్మార్
42. జైసల్మీర్, బికనీర్, జోధ్‌పూర్ ముఖ్య పట్టణాలుగా ఎదగడానికి కారణం?
    1) ఈ ప్రాంతాల నుంచి సాగునీటి కాలువ నిర్మించడం
    2) ఇవి వర్తకులు ప్రయాణించే మార్గంలో ఉండటం
    3) ఇక్కడ కోటలు దేవాలయాలుండటం
    4) ఇక్కడ వెండి, మార్బుల్ గనులు ఉండటం
43. పుష్కర్ సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
    1) రాజస్థాన్ 2) గుజరాత్
    3) మహారాష్ట్ర 4) సిక్కిం
44. విదేశీ యాత్రికులు థార్ ఎడారిని సందర్శించడానికి కారణం?
    1) ఇక్కడ ఎడారి అందాలు ఆస్వాదించడానికి
    2) ఇక్కడ ప్రజల వైవిధ్యం చూడటానికి
    3) ఇక్కడ వాతావరణం ఆస్వాదించడానికి
    4) ఇక్కడ వైద్యం చేయించుకోడానికి
45. రాజస్థాన్‌లో మిఠాయిలు చిరుతిళ్లకు ప్రసిద్ధి చెందిన ప్రదేశం?
    1) జైసల్మీర్ 2) బికనీర్
    3) జైపూర్ 4) జోధ్‌పూర్
46. కాంచన గంగ శిఖరం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) సిక్కిం 2) అరుణాచల ప్రదేశ్
    3) పశ్చిమబెంగాల్ 4) అసోం
47. సిక్కిం భారతదేశంలో కలిసిన సంవత్సరం?
    1) 1970 2) 1980
    3) 1975 4) 1985
48. సిక్కింలో ప్రసిద్ధి చెందిన బౌద్ధమతం?
    1) రుమేటిక్ మఠం 2) చోగ్యాల్ మఠం
    3) నేపాలి మఠం 4) లామా మఠం
49. కౌటిల్యుడు రచించిన 'అర్థశాస్త్రం'లో చర్చించబడిన అంశం?
    1) రాజ్యపాలన 2) ఆర్థిక విషయాలు
    3) సాహిత్యం 4) శిల్పాలు
50. ప్రజల్లో ధర్మప్రచారం చేయడానికి అశోకుడు నియమించిన అధికారులు?
    1) ధర్మ మహామాత్రులు
    2) రాజామాత్యులు
    3) ధర్మ రాయబారులు
    4) ఎవరూకాదు
51. కర్ణాటకలోని బళ్లారిలో లభించిన మ్యాకదోని శాసనం ఏ రాజు కాలానికి చెందింది?
    1) యజ్ఞశ్రీ శాతకర్ణి
    2) గౌతమీపుత్ర శాతకర్ణి
    3) పులోమావి
    4)వశిష్ఠపుత్ర పులోమావి
52. చంద్రగుప్త మౌర్యుడి కుమారుడు?
    1) బిందుసారుడు 2) అశోకుడు
    3) బింబిసారుడు 4) సంప్రీతి
53. మౌర్యుల కాలంలో సారవంతమైన అధిక జనసాంద్రత ఉన్న ప్రాంతం?
    1) తమిళనాడు తీరం 2) మాళ్వా
    3) హిందూకుష్ ప్రాంతం
    4) మధ్యభారతదేశం

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 1.2 | 2.2 | 3.3 | 4.1 |
| 5.3 | 6.2 | 7.4 | 8.2 |
| 9.3 | 10.2 | 11.2 | 12.1 |
| 13.2 | 14.3 | 15.2 | 16.3 |
| 17.3 | 18.2 | 19.4 | 20.1 |
| 21.2 | 22.3 | 23.4 | 24.2 |
| 25.1 | 26.3 | 27.2 | 28.2 |
| 29.4 | 30.1 | 31.4 | 32.2 |
| 33.3 | 34.4 | 35.3 | 36.1 |
| 37.2 | 38.3 | 39.3 | 40.2 |
| 41.3 | 42.2 | 43.1 | 44.2 |
| 45.2 | 46.1 | 47.3 | 48.1 |
| 49.1 | 50.1 | 51.3 | 52.1 |
| 53.2 | | | |

ఆంజినేయులు, ఫ్యాకల్టీ
ఏకేఆర్ స్టడీసర్కిల్,
వికారాబాద్